ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 22.05.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్‌లో, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు ఆరు, ఏడవ దశ ఎన్నికల కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.
2. ఓటు అనే ఆయుధం - అభివృద్ధి, స్వావలంబనతో కూడిన భారతదేశాన్ని తయారు చేస్తుందని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. ఇండి కూటమి అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తుంద ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి తెలిపారు.
4. ఈనెల 19వ తేదీన జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీ తో పాటు పలువురి మరణానికి సంతాపం తెలి పేందుకు ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ ఇరాన్ రాజధాని టెహ్రాన్ చేరుకున్నారు.

## UP – RALLIES

ఉత్తరప్రదేశ్‌లో, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు ఆరు, ఏడవ దశ ఎన్నికల కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధానమంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్‌లోని బస్తీ జిల్లాలో ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ... ఓటు అనే ఆయుధం – అభివృద్ధి, స్వావలంబనతో కూడిన భారతదేశాన్ని తయారు చేస్తుంది కాబట్టి బిజెపికి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఐదు దశల ఎన్నికల్లో నే బిజెపి మెజారిటీ సీట్ల లక్ష్యాన్ని సాధించిందని, అందుకే ప్రతిపక్ష నాయకులు తమ ధైర్యాన్ని కోల్పోతున్నారని ప్రధానమంత్రి అన్నారు. బస్తీ, సంత్ కబీర్ నగర్ , దుమారియా గంజ్ లోక్ సభ నియోజకవర్గాల్లో ర్యాలీలు

నిర్వహించారు. శ్రావస్తి జిల్లాలో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా నరేంద్రమోదీ మరో ర్యాలీ లో మాట్లాడుతూ... ఇండి కూటమిని తీవ్రంగా విమర్శించారు. వారు కేవలం మతవాదులు మాత్రమే కాకుండా కులతత్వవాదులు, బంధుప్రీతిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా జాన్‌పూర్ , బస్తీ జిల్లాల్లో ప్రచారం నిర్వహించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ర్యాలీల్లో ఇటీవల జరిగిన గందరగోళం, అల్లర్ల గురించి ప్రస్తావిస్తూ ప్రతిపక్షాల కార్యకర్తలు రోజు రోజుకు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మహారాజ్‌గంజ్ , ఖుషీనగర్ జిల్లాల్లో ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలను బీజేపీ మాత్రమేనని నెరవేరుస్తుందని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు హామీలు మాత్రమే ఇస్తాయని అన్నారు.

**NSD**

**FUR. REV ECI-DIRECTION**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నిషేధించబడిన ఎలాంటి ప్రకటనలు చేయరాదని పార్టీ ప్రముఖ నాయకులకు హెచ్చరికలు జారీ చేయాలని – కేంద్ర ఎన్నికల సంఘం - బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను ఆదేశించింది. ఎన్నికల సంఘం ఆయా పార్టీలకు రాసిన ఒక లేఖల్లో సమాజాన్ని విభజించే విధంగా మాట్లాడటం మానుకోవాలని త మ పార్టీకి చెందిన స్టార్ క్యాంపెయినర్‌లను కోరా లని పేర్కొంది. భారతదేశంలోని సమ్మిళిత , సున్నితమైన అంశాలకు ప్రచార పద్ధతులు స రళంగా ఉండేలా చూడాలని కోరింది. రక్షణ దళాలను రాజకీయం చేయవద్దని - కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లను కమిషన్ ఆదేశించింది. భారత రాజ్యాంగం రద్దు చే స్తారనే తప్పుడు ప్రచార ప్రకటనలు చేయవద్దని పార్టీ నాయకులకు తెలియజేయాలని ఖర్గేని ఆదేశించింది.

**NSD**

**EC-7TH PHASE CANDIDATES**

లోక్‌సభ ఎన్నికల ఏడో దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి మొత్తం 904 మంది

అభ్యర్థులు పోటీ చేయనున్నారు. ఈ దశలో జూన్ 1న ఎన్నికలు జరగనున్న 57 పార్లమెంటరీ నియోజకవర్గాలకు మొత్తం 2 వేల 105 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల సంఘం తెలిపింది. పరిశీలన అనంతరం 954 నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. పంజాబ్‌లో అత్యధికంగా 598 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చే యగా, తర్వాత ఉత్తరప్రదేశ్‌లో 13 పార్లమెంటరీ నియోజకవర్గాల నుంచి 495 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ చివరి విడతలో ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లో 13 స్థానాల చొప్పున, పశ్చిమ బెంగాల్‌లో 9, బీహార్‌లో 8, ఒడిశాలో 6, హిమాచల్‌ప్రదేశ్‌లో 4, జార్ఖండ్‌లో 3, కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్‌లో ఒక స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన జరుగుతుంది.

**SD**

**WB-AMIT SHAH**

సీనియర్ బిజెపి నాయకుడు , కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు పశ్చిమ బెంగాల్‌లోని ఘటల్ బహిరంగ సభలో ప్రసంగిస్తూ ... పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశంలోనే ఉందని, ఇకపై కూడా ఉంటుందని అన్నారు. దానిని భారతదేశం వెనక్కి తీసుకుంటుందని కూడా ఆయన చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ అవినీతి పాలన వల్ల ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, ప్రజలను అభివృద్ధికి దూరం చేసిందని అన్నారు. సందేశ్‌ఖాలీ ఘటన మహిళల గౌరవానికి మాయని మచ్చ ని అన్నారు . అంతకుముందు, అమిత్ షా కాంతి లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన ర్యాలీలో ప్రసంగించారు. పురూలియా , బంకురా లోక్‌సభ నియోజకవర్గంలో మరో రెండు బహిరంగ సభలను కూడా నిర్వహిస్తారు.

NSD

**EVE. AAP-BJP**

భారతీయ జనతా పార్టీ ఆమ్ ఆద్మీ పార్టి పైనా, ఢిల్లీ ప్రజలపైనా కుట్ర పన్నిందని ఆమ్ ఆద్మీ పార్టి సీనియర్ నాయకు రాలు అతిషి ఆరోపించారు. ఈరోజు న్యూఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అతిషి... ఢిల్లీలో నీటి సంక్షోభాన్ని సృష్టించేందుకు బిజెపి ఢిల్లీకి

నీటి సరఫరాను నిలిపివేసిందని ఆమె ఆరోపించారు. ఢిల్లీకి యమునా నీటి సరఫరాను హర్యానా ప్రభుత్వం నిలిపివేస్తున్నట్లు తమ విచారణలో తేలిందని అన్నారు. యమునా నది నీటి మట్టం కనిష్ట స్థాయికి చేరుకుందని కూడా అతిషి చెప్పారు. ఇలా ఉండగా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తమ లోపాలను ఇతరులను నెడుతున్నారని ఆప్ ప్రభుత్వంపై మండిపడ్డారు. నీటి ఎద్దడి నివారణకు గత నెలలో ఆప్ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుం దని అతిషీని ప్రశ్నించారు. తమ బలహీనతను దాచిపెట్టేందుకు , స్వాతి మలివాల్ సమస్య నుంచి దృష్టి మరల్చేందుకు ఆప్ నిరాధార ఆరోపణలు చేస్తోందని కూడా సచ్‌దేవా ఆరోపించారు.

**NSD**
**HARYANA CAMPAIGN - RAHUL**

ఈనెల 25న హర్యానాలోని పది లోక్‌సభ స్థానాలకు ఆరో విడతలో జరిగే ఎన్నికలకు ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రజల మద్దతు కోరేందుకు కాంగ్రెస్ , బీజేపీ రెండు పార్టీల అగ్రనేతలు రంగంలోకి దిగారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఈరోజు మహేంద్రగఢ్-భివానీ పార్లమెంటరీ నియోజకవర్గంలోని చర్కీ దాద్రీలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు . కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అగ్నివీర్ పథకాన్ని విమర్శించారు. ఇండి కూటమి అధికారంలోకి వస్తే ఆ పథకాన్ని రద్దు చేస్తుంద ని రాహుల్ గాంధి తెలిపారు . రైతుల రుణాలను మాఫీ చేస్తామని, రైతుల ఉత్పత్తులకు కనీస మద్దతు కోసం ధర చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. ధరల పెరుగుదల అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. భివానీలో జరిగిన సభలో ప్రసంగిస్తూ, బిజెపి సీనియర్ నాయకుడు , రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , పాకిస్తాన్‌కు చెందిన ఒక ప్రముఖ నాయకుడు గాంధీని ప్రశంసించడాన్ని ప్రస్తావిస్తూ , మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మాజీ సైనికుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్‌ను విమర్శిస్తూ, వారికి వన్ ర్యాంక్ వన్ పెన్షన్ తీసుకొచ్చింది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ రేపు భివానీ-మహేందర్‌గఢ్ నియోజకవర్గంలో ప్రచారం చేస్తారని ఆకాశవాణి ప్రతినిధి తెలిపారు.

**NSD**

**REV. VP-IRAN VISIT**

ఈనెల 19వ తేదీన జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీ తో పాటు పలువురి మరణానికి సంతాపం తెలిపేందుకు ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ ఇరాన్ రాజధాని టెహ్రాన్ చేరుకున్నారు. ఈరోజు టెహ్రాన్‌కు చేరుకున్న ఆయనకు ఇరాన్ అధికారులు స్వాగతం పలికారు. అంత్యక్రియల కార్యక్రమానికి పలువురు దేశాధినేతలు, మంత్రులు, ప్రత్యేక రాయబారులు టెహ్రాన్‌కు చేరుకుంటున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ కూడా ఇరాన్ ప్రభుత్వానికి , ఆ దేశ ప్రజలకు తమ సంతాపాన్ని తెలియజేశారు. భారతదేశం నిన్న జాతీయ సంతాప దినాన్ని పాటించింది.

**NSD**

**ANKIT::KAVITA SSP-I 22.05.2024**

**UP - RALLIES**

In Uttar Pradesh, Star campaigners of different political parties are campaigning for the sixth and seventh phase of elections. Prime Minister and senior BJP leader Narendra Modi today addressed a political rally in Basti district of Uttar Pradesh. He appealed people to vote for BJP because their vote will make a developed and self-reliant India. Prime Minister said that BJP has achieved the target of majority seats in the five phase of elections only and that is why opposition leaders are loosing their cool. The rally was organised for Basti, Sant Kabir Nagar and Dumariaganj Loksabha constituencies jointly.

Addressing another rally in Shravasti district in favour of BJP candidate Mr. Modi came down heavily on I.N.D.I. block and said that they are not only communal but also castist and promote nepotism.

Chief Minister of Uttar Pradesh Yogi Adityanath also campaigned in Jaunpur and Basti districts. Taking a dig at the recent uproar and pandemonium at the rallies of Samajwadi Party Chief Akhilesh Yadav, Yogi Adityanath said that workers of opposition are becoming nervous day by day. He will address political rallies in Sultanpur, Siddharth Nagar and Balrampur districts also while Chief Minister of Madhya Pradesh Mohan Yadav campaigned in Maharajganj and Kushinagar districts. He said that it

is the BJP who only fulfill its promises. Samajwadi Party and Congress only do lip service.

Addressing a political rally in Azamgarh district Samajwadi Party Chief Akhilesh Yadav claimed that BJP is going to loose all the 80 seats of UP and in the country they are not going to get more than 140 seats. He said that if his alliance comes to power then all the loans of poor people will be waved off.

**<>SUSHIL CHANDRA TIWARI/ LUCKNOW/ MAIL/ 1545 HRS**

**ANKIT SSP-I 22.05.2024**

**HARYANA CAMPAIGN - RAHUL ( WITH V/C)**

Campaigning is in full swing for ten Lok Sabha seats in Haryana, which will go to poll on Saturday. Top leaders of both Congress and BJP have hit the ground to seek people's support. Congress leader Rahul Gandhi today addressed an election rally in Charkhi Dadri of Mahendragarh-Bhiwani Parliamentary constituency and hit out at the government over the issue of Agniveer Scheme. He claimed that the I.N.D.I.A. bloc would scrap the scheme if voted to power. He also promised to waive off loans of farmers and bring a law for Minimum Support Price to farmers' produce. He also raised the issue of price rise. While addressing a rally in Bhiwani, senior BJP leader and Defence Minister Rajnath Singh, in reference to reported praise of Mr. Gandhi by a prominent leader of Pakistan, asked why the former Congress President is silent and is not rejecting the Pakistani compliment. He also criticised the Congress over the issue of welfare of ex-servicemen, saying it is the BJP government that brought in One Rank One Pension for them. Our correspondent reports that Prime Minister and Senior BJP leader Narendra Modi is scheduled to campaign in Bhiwani-Mahendergarh constituency tomorrow.

***V/C***

***Like other Lok Sabha seats in Haryana, Mahendragarh-Bhiwani is also expected to witness a largely bipolar contest between BJP and Congress. BJP has fielded sitting MP Dharamvir Choudhary from the seat again while Congress has given ticket to its MLA Rao Dan Singh. Jannayak Janta Party candidate Rao Bahadur Singh is trying hard to make the contest triangular on this seat. In the last Lok Sabha polls, BJP had wiped out Congress in the***

***state, winning all ten Lok Sabha seats. This time also BJP is working hard on the ground to maintain its tally while Congress is putting all its efforts to gain lost ground in the Lok Sabha elections. The Harayan assembly polls are also scheduled later this year and the result of Lok Sabha polls is bound to have an impact on the assembly elections in the state. ANUPAM MISHRA, AKASHVANI NEWS, MAHENDERGARH.***

**ANUPAM MISHRA/CHARKHI DADRI/1729 HRS**

**ANKIT SSP-I 22.05.2024**

**FUR. REV ECI-DIRECTION**

Election Commission of India (ECI) has directed BJP president JP Nadda and Congress president Mallikarjun Kharge to issue formal notes of caution to party star campaigners to refrain from making any statements prohibited in the Model Code of Conduct. In each letter issued today to the respective party presidents, the Commission said that no party or candidate should indulge in any activity or utterances which may aggravate existing differences and communal discord. The Commission has asked Mr. Nadda to direct star campaigners of his party to refrain from making speeches which may divide the society. It has further asked BJP, as the ruling party at the Centre to fully align the campaign methods to the practical aspects of the composite and sensitive fabric of India.

The Commission directs Congress star campaigners not to politicize the defence forces. It has also directed Mr. Kharge to convey the star campaigners to not make statements which give false impression such as that the Constitution of India may be abolished or sold. The Commission said that it expects Congress to fully align the campaign methods to the practical aspects of the composite and sensitive fabric of India. **The commission has said that Elections are a process when political parties not only contest to win, but also present themselves in their ideal best for the voting community.** It has further asked campaigners and candidates to desist from indulging in any political propaganda and maintain decorum during the election period. The directions came in response to the complaints filed by both parties regarding inappropriate statements made during poll campaigning.

**<><>ARPITA/1539 HRS**

**ANKIT SSP-I 22.05.2024**

**REV. VP-IRAN VISIT**

Vice-President Jagdeep Dhankhar has reached Tehran to attend the official ceremony for paying condolences on the demise of Iranian President Seyyed Ebrahim Raisi and Foreign Minister H. Amir-Abdollahian and other Iranian officials in an helicopter crash on the 19th of May. The Vice President was received by the Iranian authorities on his arrival in

Tehran today as several heads of state, ministers and special envoys continued to arrive in Tehran for the funeral ceremony. President Droupadi Murmu, Prime Minister Narendra Modi and External Affairs Minister S. Jaishankar have also conveyed their condolences to the government and people of Iran. India observed a day of national mourning yesterday, Jaishankar visited the Iranian Embassy in New Delhi to convey condolences on the tragic loss.

**<><>ARPITA/1745 HRS**

**ANKIT SSP-I 22.05.2024**

**EVE. AAP-BJP**

Aam Admi Part today came down heavily on Bharatiya Janata Party (BJP) for alleged conspiracy against the AAP and the people of Delhi. Briefing media in New Delhi today, Senior AAP leader Atishi alleged that the BJP has stopped the water flow to Delhi to cause a water crisis in the National Capital. She said that a reported investigation has revealed that Haryana Government is stopping the Yamuna water flow to Delhi. Ms. Atishi further added, the Yamuna level has reached a historic low. Meanwhile, Delhi BJP President Virendra Sachdeva hit out at AAP government for blaming others for their own shortcomings. He asked Atishi what steps she has taken in the past month to prevent water scarcity. Mr. Sachdeva alleged that to hide their weakness and divert attention from the Swati Maliwal issue, AAP is making baseless allegations.

**<><>ARPITA/1754**
**ANKIT SSP-I 22.05.2024**

**PKM/SK FSP-I 22.05.2024**

**WB-AMIT SHAH**

Addressing public meeting at Ghatal in West Bengal today, Senior BJP leader and Union Minister, Amit Shah said POK is with India, it will be and

India will take it back. He said said ruling Trinamool Congress of West Bengal is corrupted and deprived the people of Bengal of development. Sandeshkhali incident is a blot on the dignity of women. Earlier, Mr. Shah had addressed a rally in Kanthi Lok Sabha constituency. He will also hold another two public meetings in Purulia and Bankura Lok Sabha constituency.

**<><>KALYAN LAHA/KOLKATA/MAIL/1345**

**PKM FSP-I 22.05.2024**

**EC-7TH PHASE CANDIDATES**

A total of 904 candidates will contest elections from eight states and Union territories in the seventh phase of Lok Sabha elections. The Election Commission said that a total of 2 thousand 105 nominations were filed for 57 Parliamentary Constituencies going for polls on June 1. After the scrutiny of all nominations filed, 954 nominations were found to be valid. Punjab received the highest number of nomination forms with 598 candidates filing nominations from 13 Parliamentary Constituencies. This was followed by Uttar Pradesh with 495 nominations from 13 Parliamentary Constituencies. In this last phase of elections, Thirteen seats each in Uttar Pradesh and Punjab, nine seats of West Bengal, eight seats of Bihar, six seats of Odisha, four seats of Himachal Pradesh, three seats of Jharkhand and one seat in Union Territory of Chandigarh will go to polls. The counting of votes for all the phases will take place on the 4th of June.

**<><>PALLAVI/1330 hrs**